
మంగళవారం 17-4-2012

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+20 వెల: ₹ 3.00 సంపుటి: 5, సంచిక: 25

## రైతుల రోదన పట్టదా?

ప్రభుత్వంపై వైఎస్ జగన్ ధ్వజం

- లక్ష ఎకరాలు బీడుపడినా పట్టించుకోరా?
- పసుపు, పత్తి, మిర్చి రైతుల కన్నీళ్లు కన్పించవా?... కూలి గిట్టుబాటు కాక జనం వలస పోతున్నారు
- పేదలు, రైతుల కోసమే మా ఎమ్మెల్యేలు పదవులు త్యజించారు
- ఉప ఎన్నికల ఫలితాలతో ప్రభుత్వానికి బుద్ధి రావాలి

- 8వ పేజీలో

HENNAI | MUMBAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# రూ.12 వేలతోనే ఎకరాలో డ్రిప్

- అమెరికా కంపెనీతో అగ్‌శ్రీ ఒప్పందం
- రాష్ట్రంలో బిందు సేద్య పరికరాల విక్రయం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వ్యవసాయరంగ సేవలందించే హైదరాబాద్‌కు చెందిన అగ్‌శ్రీ అగ్రికల్చరల్ సర్వీసెస్... అమెరికాకు చెందిన డ్రిప్‌టెక్ అనే కంపెనీతో చేతులు కలిపింది. తక్కువ వ్యయంలో బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పరికరాలను ఆంధ్రప్రదేశ్‌లో విక్రయించేందుకు రెండు సంస్థలు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా డ్రిప్‌టెక్ అభివృద్ధి చేసిన బిందు సేద్య వ్యవస్థను ఆంధ్రప్రదేశ్‌లో అగ్‌శ్రీ పంపిణీ చేస్తుంది. దీంతో ఒక ఎకరాకు కేవలం రూ.12,000 ఖర్చుతో బిందు సేద్యం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని అగ్‌శ్రీ చైర్మన్ బిక్షం గుజ్జ సోమవారం ఇక్కడ విలేకరులకు తెలిపారు. సంప్రదాయ బిందు సేద్య వ్యవస్థకు ఎకరాకు రూ.50,000 వరకు ఖర్చవుతుందని చెప్పారు. ప్రభుత్వ సబ్సిడీతో సంబంధం లేకుండా నేరుగా రైతులకే డ్రిప్‌టెక్ వ్యవస్థను విక్రయిస్తామని బిక్షం వెల్లడించారు. రాష్ట్రంలో 17 లక్షల ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్‌కు అవకాశం ఉందని, 5–6 లక్షల ఎకరాలకు దీన్ని సరఫరా చేయాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. సన్న, చిన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని కూరగాయలు, పూల తోటలు, చెరకు, పత్తి, మిర్చి, పసుపు వంటి పంటలకు అనువుగా ఉండేలా ఈ వ్యవస్థను అభివృద్ధి చేశామని డ్రిప్‌టెక్ సీఈవో పీటర్ ఫ్రిక్‌మ్యాన్ వెల్లడించారు. లేజర్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా అన్ని మొక్కలకూ ఒకే పరిమాణంలో నీటి లభ్యత ఉంటుందన్నారు. ఐదేళ్లు మన్నికగా ఉండే ఈ వ్యవస్థ వల్ల 70 శాతం నీటిని ఆదా చేయొచ్చని, 30 శాతం అధిక దిగుబడిని సాధించవచ్చన్నారు. ఎస్‌కేఎస్ మైక్రోఫైనాన్స్ వ్యవస్థాపకుడు విక్రమ్ ఆకుల.. అగ్‌శ్రీ కంపెనీలో స్వల్ప పెట్టుబడి పెట్టారు. అగ్‌శ్రీలో ఆయన వాటాను కంపెనీ వర్గాలు ధ్రువీకరించాయి. మరోవైపు డ్రిప్‌టెక్‌లో ప్రముఖ ఇన్వెస్టర్ వినోద్ ఖోస్లా పెట్టుబడులున్నాయి.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డ్రిప్‌టెక్ సీఈవో పీటర్. పక్కన అగ్‌శ్రీ చైర్మన్ బిక్షం గుజ్జ